# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 138
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
ఫిబ్రవరి 21, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net







## నిబద్ధతకు స్ఫూర్తి.. డాక్టర్ రాపర్తి సురేష్


- వైద్యరంగంలో సురేష్ ఆదర్శం
- నిరుపేదలు, అవసరార్థులకు తన సొంత ఆసుపత్రిలో చేయూత
- అజర హాస్పిటల్ లో సేవలు

7లో..



# మండుతున్న ఎండలు పెరుగుతున్న వినియోగం



- 16,140 మెగావాట్ల గరిష్ఠ స్థాయికి విద్యుత్ వాడకం
- ఏప్రిల్, మే నెలల్లో 17వేల మెగావాట్లకు చేరనున్న డిమాండ్
- మార్చికి ముందే దంచికొడుతున్న ఎండలు
- సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోత ప్రారంభమైది. దీంతో ఇటు గృహవినియోగంతో పాటు అటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వాడకం క్రమంగా పెరుగుతోంది. అయితే 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగింది. అదే విధంగా యాసంగి పంటలకు విరివిగా బోర్లను ఉపయోగిస్తున్నందున విద్యుత్ వినియోగం కూడా అదే స్థాయిలో పెరుగుతున్నట్లు విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. ఈ నెల 10న 15,998 మెగావాట్ల రికార్డును చేరుకున్న వినియోగం బుధవారం ఉదయం 16,140 మెగావాట్ల అత్యధిక విద్యుత్ వినియోగం నమోదు కావడం విశేషం. ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏటా మార్చి నెల నుంచి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. కాని ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రికార్డు స్థాయితో విద్యుత్ డిమాండ్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. అయితే మార్చికి ముందే వేడిమి తారెత్తించడమే విద్యుత్ వినియోగం పెరగడానికి కారణంగా భావిస్తున్నారు. సౌర విద్యుత్ పెరిగితేనే విద్యుత్ సమస్యలకు శాశ్వత చెక్ పెట్టవచ్చని విద్యుత్ శాఖ అధికారులు భావిస్తున్నారు.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..



2లో..

## తియ్యనైనది మాతృభాష

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




8లో..

## మావోయిస్టు లొంగుబాటు

- అమెపై రూ.4లక్షల ప్రభుత్వ రివార్డు
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



8లో..

## తాగు, సాగు నీటి కష్టాలు రావద్దు

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- అధికారులతో కలిసి ఎస్సారెస్పీ కాలువల పరిశీలన




2లో..

## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. మహా శివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం

- ఓరుగల్లులో పోస్టర్ విడుదల

# మండుతున్న ఎండలు పెరుగుతున్న వినియోగం





- 16,140 మెగావాట్ల గరిష్ఠ స్థాయికి విద్యుత్ వాడకం
- ఏప్రిల్, మే నెలల్లో 17వేల మెగావాట్లకు చేరనున్న డిమాండ్
- మార్చికి ముందే దంచికొడుతున్న ఎండలు
- సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్టంలో ఈ ఎండాకాలం విద్యుత్ వినియోగం భారీగా పెరిగే అంచనాలున్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం మాత్రం పెరగలేదు. పీఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకల వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యత్ వినియోగంపై అజమాయిషీ, ఆడిట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేకుండా పోయింది. అయితే వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంటే దానిని ఇతర రంగాలకు వినియోగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది.. ఏయే పంటలు పండిస్తున్నారు..వారికి ఎంత విద్యుత్ అవసరమన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

### మొదలైన కోతలు..

ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో ఎవరికి తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత



పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు.

### సగటున 300 మిలియన్ యూనిట్లు..

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. తెలంగాణ జెన్‌కో విద్యుత్ కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా ఎనిమిది ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్స్ఛేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తోంది. అంటే 60 శాతానికి పైగా విద్యుత్ ను ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్ ఎక్స్ఛేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు.

### రికార్డు వినియోగం..

గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి 10వ తేదీనే 15,998 మెగావాట్లు, 19వ తేదీన 16,140 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. అయితే తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని 1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ తో పాటు యాదాద్రిలోని 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఐదు యూనిట్లలో ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం 1,880 మెగావాట్ల పవర్ అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు.

### సౌర విద్యుత్ పై దృష్టి..

రోజు రోజుకూ పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెరుగని కారణంగా రాష్ట్రంపై ప్రతి ఏటా రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడుతుంది. దీంతో సౌర విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు. ఇదే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయడం ద్వారా విద్యుత్ కొరత లేకుండా చూడవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ యోజనకింద ప్రతి గృహ యజమాని విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోగలిగితే ఇక విద్యుత్ కొరత ఉండనే ఉండదు.

# తియ్యనైనది మాతృభాష

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తియ్యనైనది మాతృభాష.. దీనిని మనం మరువరాదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని నక్కలగుట్ట శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు తెలుగు విభాగం ఆధ్వర్యంలో పద్య రచన పోటీలు, తెలుగు భాష గొప్పతనంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కడియం కావ్య సర్టిఫికెట్స్, మెడల్స్, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం కావ్య మాట్లాడుతూ.. తెలుగు భాష మన మాతృభాష. మనం మన మాతృభాషలో ప్రావీణ్యం సంపాదిస్తేనే ఇతర భాషల్లో కూడా సులభంగా ప్రావీణ్యం లభిస్తుందన్నారు. నేటి కాలంలో పలువురు మన మాతృభాష తెలుగును చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మనం మాతృభాషను గౌరవించుకోవాలి, తెలుగులో ఉన్న ప్రముఖ గ్రంథాలను, మన ఇతిహాసాలను చదవాలన్నారు. అప్పుడే తెలుగు మాధుర్యం తెలుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. మన జీవితంలో ఎన్ని భాషలు నేర్చుకున్నప్పటికీ మన తల్లి నుంచి నేర్చుకున్న మాతృభాషను మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, జోనల్ కోఆర్డినేటర్ జి.శివ కోటేశ్వరరావు, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ నలిని శ్రీ, పాఠశాల ఇంచార్జి డి.నాగేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాసాచారి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. మహా శివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం




- ఓరుగల్లులో పోస్టర్ విడుదల

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఈ నెల 26 నిర్వహించనున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం వరంగల్ లోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎన్ఐటీ ప్రొఫెసర్ పాండు రంగారావు, ప్రముఖ జర్నలిస్టు పల్లె రాములుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. గత వైభవం తెలిసినప్పుడే మన భవిష్యత్ గమ్యాన్ని చేరుకోగలమని, కాబట్టి, ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతీ పౌరుడు మన ప్రాంత విశిష్ఠత, ఔన్నత్యం తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ప్రతీ ఏడు మన ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా వైభవాన్ని చాటుతూ అత్యంత వైభవోపేతంగా మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు, మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతున్న వారికి ప్రతీ ఏడు లాగే ఈ ఏడాది కూడా కాకతీయ పురస్కారం ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుందన్నారు.

### ప్రత్యేక కార్యక్రమాలు..

ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గార్లచే ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు రాకేష్ రెడ్డి తెలిపారు. చిందు యక్షగాన కళాకారులు పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి, దేశపతి శ్రీనివాస్, అనంత శ్రీ రాం లచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం సందేశాలు ఉంటాయన్నారు. అలాగే జాగరణలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరణి శివతాండవం, సహస్ర లింగార్చన, సప్త హారతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఓరుగల్లు ప్రజలు తమ ఇంటి కార్యక్రమంగా భావిస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినట్లే ఈ ఏడాది కూడా పెద్దయెత్తున తరలివచ్చి జాగరణలో పాల్గొని మహా శివరాత్రి పర్వదిన సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలని రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ అభిషేక్, జాయింట్ కో–ఆర్డినేటర్ దీపక్, కార్పొరేటర్ రవి నాయక్, వద్దిరాజు విక్రమ్, పుష్ప, డాక్టర్ కొమురన్న, బోడ విజయ్, కొడారి రవి, శానబోయిన రాజ్ కుమార్, నరేష్, కృష్ణమూర్తి, కంది యాదగిరి, రాజు పోశాలు, యశ్వంత్, శివ, రోహిత్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినిని కలిసిన కేఎంసీ జూడాలు

● రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని శుక్రవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకతీయ మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి 02న కేఎంసీలో నిర్వహించే మెగా రక్త దాన శిబిరం ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఎంజీఎం, కేఎంసీ దవాఖానలో వచ్చే రోగులకు అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని చేపట్టిన కార్యక్రమం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. కేఎంసీ అభివృద్ధి కోసం ఇప్పటికే 2 కోట్లను మంజూరు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా నా



దృష్టికి తీసుకురావాలని సూచించారు. పేద ప్రజల వైద్యం పట్ల ప్రభుత్వం ఎంతో బాధ్యతగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాయినిని కలిసిన వారిలో డాక్టర్ శ్రీనాథ్ (ఛైర్‌పర్సన్, టి.జూడ ), డాక్టర్ లోకేష్ (వ్యవస్థాపకుడు, మెడికోస్ బ్లడ్ డోనర్ క్లబ్) డా.మధన్, డా. బిందు, డాక్టర్ ముస్తఫా, డాక్టర్ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

■ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాల పాటు మనుగడ సాధించాలంటే ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మూడు రంగుల జెండాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అధికారంలో లేని పదేళ్లలో మనం పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చేరేలా పని చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని కనబరచాలన్నారు. యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్ మాట్లాడుతూ మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చామని, అవినీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీ గెలుపులో యువజన కాంగ్రెస్ నాయకుల



పాత్ర కీలకమని రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల మాజీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పిట్టల లోకేష్, నూనె మణికంఠ, వంగ సాయి పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి గాయాలు

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పల్లె రవీందర్ గౌడ కులవృత్తిలో భాగంగా గురువారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా కాలుజారి పడడంతో చేయి విరిగింది. పరకాల పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా గౌడ కార్మికులు పల్లె వెంకన్న, కత్తి వీరస్వామి, ఆకుల శ్రీనివాస్, పల్లె రాజు మాట్లాడుతూ రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ




**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సౌరం సంపత్ తల్లి యాకమ్మ మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన స్పందన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాస్తారు

● మీడియాలో చిన్న పెద్ద అనే తేడాలుండవు
● అధికార పార్టీ నేతల వ్యాఖ్యలు సరికాదు

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని, మీడియా స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కొందరు అధికార పార్టీ నాయకులు మీడియాను చులకనగా చేస్తూ, పత్రికల్లో వివక్ష చూపేలా విమర్శలు చేయడం టీఎస్ జేయూ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వార్తలు రాస్తే నిజం కాదనిపిస్తే ఖండిచాలే తప్పా బెదిరింపులకు గురించేసేలా మాట్లాడవద్దన్నారు. వెంటనే



చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని, పత్రికలలో చిన్న పెద్ద తేడా ఉండదన్నారు. మీడియాపై విమర్శలు చేసే ముందు అన్ని ఆలోచించి మాట్లాడాలని స్వార్థ ప్రయోజనాల కోసం మీడియాను విభజించి మాట్లాడటం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి, కోశాధికారి శేఖర్ నాని, జిల్లా సంయుక్త కార్యదర్శి, బొచ్చు భూపాల్, ఈసీ మెంబర్ కె.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ షాపులో చోరీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** డ్రై ఫ్రూట్స్ కిరాణా షాప్ వెనుక వైపు తలుపులు పగలగొట్టి లోనికి ప్రవేశించి రూ.60 వేల విలువైన సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్ గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లి సీసీ పుటెజ్ ను ధ్వంసం చేసి, హార్డ్ డిస్క్ లను చోరీ చెసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ డ్రై ఫ్రూట్స్ కిరాణ దుకాణం కార్యకలాపాలు ముగించుకొని రాత్రి వేళ షాప్ కు తాళాలు వేసి ఇంటికి వెళ్లి మరుసటి రోజు షాప్ తెరిచే సరికి వెనుక వైపు తలుపులు పగులగొట్టి ఉండడంతో దొంగలు పడ్డారని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి క్షుణ్ణంగా పరిశీలించి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

# నిర్మాణ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఎస్ఆర్ఆర్ తోట కీర్తిబార్ నుంచి పుట్నాల మిల్లు వద్ద వరకు వేస్తున్న ప్రధాన రహదారి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా అధికారులకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. స్థానిక ప్రజలతో కార్పొరేటర్ మాట్లాడుతూ 33, 32వ డివిజన్ మధ్యలో ఉండే ఈ రోడ్డుకు తన డివిజన్ నిధుల నుంచి రోడ్డు వేస్తున్నానన్నారు. అదేవిధంగా ఏ సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని, అందుబాటులో ఉంటానన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కార్పొరేటర్ ను అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యేపై మంత్రి కోమటి రెడ్డి

# వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి కావాలనే గండ్ర వెంకటరమణారెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెల్ల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి గండ్ర వెంకట రమణారెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక భూపాలపల్లిలో నిన్న జరిగిన రాజలింగమూర్తి హత్య విషయంలో రాజకీయం చేస్తున్నారన్నారు. కేవలం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి హత్య రాజకీయాలు మా ప్రభుత్వంలో గానీ, రమణారెడ్డి గాని ఇప్పటివరకు చేయలేదన్నారు. మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, యూత్ మండలాధ్యక్షుడు మారేపల్లి మోహన్, కరణ్ బాబు, మస్కే భాస్కర్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు వెంకట్ ఉన్నారు.

# జర్నలిస్టులకు ఆకాశమే హద్దు..

➲ సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు
➲ కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం



వరంగల్ వాయిస్, కేయూ : జర్నలిస్టులకు ఆకాశమే హద్దు అని, లిమిట్స్ ఉండవని, సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు మాత్రమే అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఫ్రెషర్స్ డేకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులకు లీడర్ షిప్ క్వాలిటీస్ ఉంటాయని, సమస్యల మీద ఎప్పటికప్పుడు ముందుంటారని, ఆ సమస్యల పరిష్కారానికి పాటుపడతారని అన్నారు. విద్యార్థులు భాష నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అబ్బాయిల కంటే అమ్మాయిలకు ఇంకా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని టీవీ మీడియాలో అమ్మాయిలు ఇప్పుడు ఎక్కువగా కనబడుతున్నారని తెలిపారు. జర్నలిజం విభాగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని, అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్ గా క్లాసులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయి పర్యటనలో వారి అనుభవాలను రంగరించి ఎన్నో మెలుకువలను తెలుసుకునేందుకు విద్యార్థులు కష్టపడితే విద్యార్థులందరూ కూడా త్వరగా సెటిలయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సీడీఓఈ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ అన్ని కోర్సుల కంటే జర్నలిజం కోర్సు ముఖ్యమైనదని, దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ సీ డైరెక్టర్ ఐలయ్య, కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత, జర్నలిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సుధాకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవితో పాటు మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికరణకు బీజేపీ ప్రాధాన్యం

### బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న



వరంగల్ వాయిస్, పరకాల : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా పదవి చేపట్టడం గర్వించదగ్గ విషయమని హనుమకొండ జిల్లా బీజేపీ కార్యదర్శి, ఆర్య వైశ్య యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రామన్న అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ మహిళ సాధికరణలో భాగంగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తు దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఒక వైశ్య బిడ్డను ముఖ్యమంత్రిగా చేసినందుకు ఆర్యవైశ్య సంఘం తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తుందని, అందుకు నిదర్శనమే నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా నియామకమైందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం సంసిద్ధంగా ఉండాలని కోరారు. గ్రామాలలోని రైతులు, మహిళలు యువతతో సహా పట్టణంలో ఉన్న ప్రజలందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనతో దేశం సౌభాగ్యంగా ఉందని, రాబోయే రోజుల్లో బీజేపీని పటిష్ట పరచడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గురుకులం విద్యార్థులు



వరంగల్ వాయిస్, మడికొండ : మడికొండలోని టీజీడబ్ల్యూఆర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ బి.కుమారస్వామి తెలిపారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వికారాబాద్‌లో నిర్వహించే సబ్ జూనియర్ పోటీల్లో గురుకులంలో 9వ తరగతి చదువుతున్న ఎల్ హరీష్, ఎం మనోజ్, సందీప్, రాహుల్ ఆడనున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యార్థులను వైస్ ప్రిన్సిపాళ్లు వీరాచారి, బి.రాజు, పీడీ రమేష్, పీఈటీ నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



వరంగల్ వాయిస్, దామెర : రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామనే హామీ నిలబెట్టుకోవాలని, నిధులు కేటాయించకపోవడం విద్యక్తకు దారిచూపుతుందని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్ ఆధ్వర్యంలో దామెర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్, కర్ణాకర్ మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. రానున్న 2025-26 బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బదులు పాడుబడ్డాయని పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని విన్నవించారు.

## ఎమ్మెల్సీగా బక్క జడ్సన్‌ను గెలిపించండి

### ప్రముఖ చిత్రకారుడు ప్రభు



వరంగల్ వాయిస్, జమ్మికుంట : కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బక్క జడ్సన్ శుక్రవారం జమ్మికుంటకు చెందిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు ) మద్దతు కోసం రావడం జరిగింది. ప్రభు ఆర్ట్ గ్యాలరీకి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో డబ్బు, రాజకీయ అధికార బలం ఉన్న సంపన్నులతో పోటీపడుతున్న ప్రశ్నించే గొంతుక, ప్రజల పక్షాన ఉండే నాయకుడు, ఎక్కడ అన్యాయం జరిగిన నిలదీసే నేత పక్క జడ్సన్ పోటీ చేయడం గర్వంగా ఉందన్నారు. సామాన్యుడిగా ఉంటూ ప్రజల మధ్యల తిరుగుతూ వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకుడే బక్క జడ్సన్ అని కొనియాడారు. అతనికి పట్టభద్రులు అందరు ఆలోచనలతో తమ అమూల్యమైన ఓటును నీతి, నిజాయితీ నిబద్ధతతో నిరుపేద నాయకుడు బక్క జడ్సన్ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవే బాధ్యత పట్టబద్రులపైన ఉందన్నారు. ఈ కార్యమంలో శివ, కాశి, కలీం, జావిద్ తదితరుల పాల్గొన్నారు.

## మైనర్లు వాహనం నడిపితే చార్జిషీట్ నమోదు



వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా వారిని జువెనైల్ మేజిస్ట్రేట్ ఒక రోజు బాలల అబ్జర్వేషన్ హోంకు తరలించారు. ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందని వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన వాహనదారుడికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ. 2500 జరిమాన విధించారన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో 16 మందిని హాజరు పరుచగా బాదినేని రమేష్, లక్మా సందీప్ లకు రూ.500 జరిమాన, ఒక రోజు సామాజిక సేవా శిక్ష పడగా వరంగల్ తహశీల్దార్ వద్దకు పంపి మిగతా (14) మందికి రూ.14,600 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు.

## మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు

■ మిర్చి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు



వరంగల్ వాయిస్, కేసముద్రం : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాళా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం, కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి రైతుల పంటలు కొనుగోలును పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయా మార్కెట్ చైర్మన్లు సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ సోమిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో ధరలు నిర్ణయించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి పండించిన రైతులు ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో ఉన్నారన్నారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో సరైన మార్కెట్ ధర రావడం లేదని, దోపిడీ ఎక్కువగా ఉన్నదని, చాలామంది రైతులు ఖమ్మం, మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. కేసముద్రం మార్కెట్ లో ఈ-నామ్ విధానంతో పంటల కొనుగోళ్ల వల్ల రైతులకు మేలు జరుగుతుందని పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా నడుస్తుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానం అమలైతే ప్రభుత్వ మార్కెట్ సిస్టం దెబ్బతిని మార్కెట్ వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్ లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్శన బృందంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న, శ్రీనివాస్, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

➲ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
➲ పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్



**వరంగల్ వాయిస్, ములుగు :** వరంగల్– ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వరంగల్– ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పీఓ, ఏపీఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

### డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి..

జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం ( నార్కోటిక్ డ్రగ్స్ )పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డీసీఆర్బీ డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, డీఈఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిట్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వరంగల్ వాయిస్, చిట్యాల :** భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొత్తపెల్లి రామచంద్రమూర్తి (ప్రజాతంత్ర), అధ్యక్షుడిగా కాట్రైవుల ఐలయ్య(ప్రజా పక్షం), ఉపాధ్యక్షుడిగా పుల్ల రవి తేజ(ఆర్ బీ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా కట్కూరి రమేష్(ssc channel),సహాయ కార్యదర్శిగా బోళ్ల రాజేందర్(ప్రజా జ్యోతి), ప్రచార కార్యదర్శిగా కట్కూరి శ్రీనివాస్ (నేటి ధాత్రి), కోశాధికారిగా శృంగారపు రంగాచారి (వరంగల్ వాయిస్), ముఖ్య సలహాదారుడిగా చింతల రమేష్, కార్యవర్గ సభ్యులుగా వెల్దండి సత్యనారాయణ(నవ తెలంగాణ), చింతల రాజశేఖర్(విజయ క్రాంతి), గుర్రపు రాజమొగిలి(పీపుల్స్ డైరీ), బుర్ర రమేష్ గౌడ్(మీ వార్త), మోకిడి సతీష్(ప్రజా సాక్షి), సరిగొమ్ముల రాజేందర్(నేటి ప్రజావాణి), మడిపడిగే సంపత్ కుమార్(తెలంగాణ కిరణం) ఎన్నికయ్యారు. కాగా, చిట్యాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు నూతనంగా ఎన్నికైన కమిటీకి సహకరించాలని వారు కోరారు.



# డోర్నకల్‌లో ఆడిషనల్ కలెక్టర్ తనిఖీలు

### ఎండాకాలం తాగునీరు అందించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** పట్టణ కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీ లో తీసుకుంటున్న చర్యలను కమిషనర్ ఉదయ్ కుమార్ తో వాకప్ చేశారు. ముఖ్యంగా ఎండాకాలం ప్రజలకు తాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు పరిశీలించారు. పట్టణంలో చెత్తాచెదారాన్ని తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలు, వినియోగిస్తున్న వాహనాలపై తనిఖీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. మిషన్ భగీరథ అవరోధం ఎదురైనప్పుడు ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యేక మార్గాలతో సిద్ధంగా ఉండాలని అధికారులను సూచించారు. నాగరాజు, సాయి పాల్గొన్నారు.

# పార్టీలో యువజన కాంగ్రెస్‌దే కీలక పాత్ర



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవవర్గాల అధ్యక్షులకు ఈనెల 16 నుంచి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని రిసార్ట్ లో నిర్వహించిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరివి పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమైందని, యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్ధవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సురభి దివేది జీ, సెక్రటరీ ఇంచార్జి కర్ణాటక స్టేట్ కాంగ్రెస్ మధు యాస్కి గౌడ్, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను తీసుకున్నట్లు వారు తెలిపారు.

# ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సీఐ రాజగోపాల్, అగ్రికల్చర్ అధికారి ప్రశాంత్ కుమార్ తో కలిసి తనిఖీ చేశారు. పెస్టిసైడ్స్, బయో కెమికల్స్ ను అదేవిధంగా ఫర్టిలైజర్ షాపుకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు. మండలంలోని ఫర్టిలైజర్ వ్యాపారులు అనుమతి లేని మందులను, విత్తనాలను రైతులకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆరెకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతాజీకి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి టీఆర్ఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ స్వీట్స్ తినిపించి ఆరె కులస్తుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అధికార పార్టీ నేతగా సంతాజి రైతుల పక్షాన కూడా సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని కోరగా, సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తివంచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడారని చెప్పారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, రవీందర్ హింగే, సంఘం మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు, రైతు సంఘం నాయకుడు రైతు నాయకులు కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# నాపై దాడి చేసిన నిందితులకు శిక్ష పడేలా చూడాలి

### ఎమ్మెల్యే నాయినికి తోట పవన్ వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా నాటి టీపీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ సమయంలో నాపై దాడికి పాల్పడిన దాడికి పురిగొల్పిన నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి తోట పవన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ల ఆగడాలను అడుగడుగున నిలదీశానని కార్పొరేటర్ సోద కిరణ్, బీఆర్ఎస్ నాయకుడు రంజిత్ రెడ్డి తమ అనుచరులతో హత్య యత్నం చేశారని తెలిపారు. ఆ సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ చేసి చార్జిషీట్ కోర్టులో వేశారు. కానీ, అందులో దాడికి పురిగొల్పిన నిజమైన నిందితుల పేర్లను నాటి ప్రభుత్వం లేకుండా చేసిందని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని పోయారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాయిని న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల పరిధిలోని నాగారం, లక్ష్మీపురం, పైడిపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలోమంజూరు చేయబడిన పౌల్ట్రీ షెడ్, క్యాటిల్ షెడ్ నర్సరీ పనులను ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత లతో కలిసి ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు పరిశీలించారు. ఈ నెల చివరి వరకు పనులు పూర్తి చేసినట్లైతే మార్చి నెలలో బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని లబ్దిదారులకు సూచించారు. అలాగే కమిషనర్ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ హైదరాబాదు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అజోల్లా, నాడెప్ కంపోస్టు, పశువుల షెడ్లు, పండ్ల తోటల పెంపకం, ఫాం పాండ్స్, భూమి అభివృద్ధి పనులు ప్రజా ఇంకుడు గుంతలు, పొలం బాట లాంటి వ్యక్తిగత పనులు చేసే విధంగా ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. సంబంధిత లబ్దిదారులు, పంచాయతీ కార్యదర్శులు రిజ్వానా, దినేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల, చిరంజీవి వెంట ఉన్నారు.

# గౌతమీ కాలేజీలో ఘనంగా ఫేర్‌వెల్ డే




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో గౌతమి కాలేజీలో ఘనంగా ఫేర్ వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగానీ అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చునని, ప్రతీ విద్యార్థికి ఏదో ఒక టాలెంట్ వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, ఆ టాలెంట్ ను ఇలాంటి సమయంలో బయటికి రావడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆటా పాటలలో పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీరామ్, అనిత, సరిత, రఘు, రవికుమార్, సంపత్, విధ్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

# అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రానున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో వచ్చే మూడు రోజులు జిల్లాలోని సీనియర్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యం సానిటేషన్, అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీఓల సమన్వయంతో వసతి గృహాలను విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా హాస్టళ్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్దుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలన్నారు. నిత్యం సానిటేషన్ చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఆహారం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు నూరు శాతం హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇప్పటికే సూచించిన ప్రణాళిక ప్రకారం ప్రత్యేక అధికారులు వసతి గృహాల సందర్శన తనిఖీలు చేయాలని ఆయన తెలిపారు,

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

- ఎర్ర జెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి
- సీపీఐ కార్యాలయంలో రెడ్ బుక్ డే




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెట్టుబడి దారీ వ్యవస్థకు కాలం చెల్లిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక రెడ్ బుక్ డే విడుదల సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని భాషలలో అచ్చు అయి నేటికీ ఎక్కువ సంఖ్యలో కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేస్తున్నారని, దాని మార్గంలో కొనసాగేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రపంచంలో మతోన్మాదులు మూఢ నమ్మకాలు పెంచి పోషిస్తున్నారని, వారికి సైన్స్ మీద నమ్మకం ఉండదని, ప్రపంచ మానవాళి మనగడ కోసం కమ్యూనిస్టులు బూర్జువా వర్గంపై నిరంతరం పోరాడుతున్నారని, సైన్స్ ను, భౌతిక వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నేటి కార్పొరేట్ యుగంలో మూఢనమ్మకాల విస్తృత ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారని, వేగంగా మానవుడు కంప్యూటర్ యుగంలో కొనసాగుతున్న నేటి సందర్భంలో దేశంలో జాతీయ వాదం పేరుతో వారు అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారన్నారు. పెట్టుబడుదారి వ్యవస్థ బల పడే కొద్దీ సమాజంలో అంతరాల పెరుగుతాయని, పెట్టుబడిదారి వ్యవస్థలో నిరుద్యోగం పెనుభూతంలా కొనసాగుతుందని అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక ఏర్పడి 177 సంవత్సరాలు కొనసాగుతున్నా ప్రపంచంలో అన్ని భాషల్లో ఎక్కువగా ప్రచురితమై ప్రజలు చదువుతున్నారని, కారల్ మార్క్స ఎంగేల్స్.. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎలా దోపిడీ గురవుతున్నారో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పెట్టుబడుదారి వ్యతిరేకంగా సమాజ స్థాపన కోసం అంతరాలేని సమాజం కోసం బానిస సమాజానికి వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి ఎనిమిది గంటల పని విధానం కోసం ఎలా ఉద్యమించాలో తెలిపారన్నారు. ప్రపంచ గతిని మార్చిన కమ్యూనిస్టు ప్రణాళికను కార్యకర్తలు, నాయకులు ఎక్కువ సంఖ్యలో నిరంతరం అధ్యయనం చేయాలని, దేశ పరిస్థితులను ఆ ప్రాంతంలో పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్స ఎంగేల్స్.. రచనలను. చదవాలన్నారు. నిరంతరం అధ్యయనంతో సమ సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు కోరారు. అనంతరం కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాలను మరి పార్టీ సాహిత్యాన్ని కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెరు వీరస్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల భిక్షపతి, నాయకులు బత్తిని సదానందం, వేల్పుల సారంగ పాణి, కొట్టెపాక రవి, కండె నరసయ్య, దామెర సుదర్శన్, ఏదునూరి వెంకటరాజం, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యాసంగి పంటకు సాగునీరు అందించాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** రైతులకు గోదావరి నీటిని విడుదల చేసి యాసంగి పంటకు సాగు నీటిని అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం రెండవ మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని దుయ్యబట్టారు. మేకల గట్టు, ఖిలాషా పురం పటేల్ చెరువులో నీరు లేక, బోర్లలో సైతం నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు తెలిపారు. వెంటనే గోదావరి జలాలు విడుదల చేసి ఖిలాషాపురం పటేల్ చెరువు, మేకల గట్టు చెరువు, ఎర్రగడ్డ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా, మంగళ్ బండ తండలోని చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శిగా సాధన అశోక్ ను ఎన్నుకోగా మొత్తం 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ, సాదం అశోక్, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్‌తో అందుబాటులో పరిశోధన వనరులు

- కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం

**వరంగల్ వాయిస్, కేయూ :** "వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ ద్వార అందరికి అందుబాటులో పరిశోధన వనరులు"అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ మెంబర్ ఇంచార్జి, ఆచార్య సి.జే. శ్రీలత అధ్యక్షత సెనెట్ హాల్ లో శనివారం ఉదయం "వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ "అంశంపై నిర్వహించిన ఒక రోజు జాతీయ సదస్సు, ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, లైబ్రరీ విభాగ బోధన, బోధనేతర ఉద్యోగులు, ఇతరులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక పరమైన, వ్యవస్థాపరమైన, సమయ పరమైన, విశ్లేషణ పరమైన, పరిశోధన అడ్డంకులు తొలగి, పరిశోధనలకు, విజ్ఞాన సమపార్జునకు దోహద పడుతుందన్నారు. తక్కువ శ్రమ, ఖర్చుతో పరిశోధకులకు సెకండరీ డేటా లభ్యత ఉంటుందన్నారు.ఇంటర్ డిసిప్లినే పరిశోధన





పెరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వ ప్రజాస్వామ్య నిర్ణయం విద్య, వైజ్ఞానిక, పరిశోధనలలో హర్షించదగ్గదని పేర్కొన్నారు. నాణ్యమైన పరిశోధన పెరుగుతుందని బెంగళూర్ ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్ వర్క్ సంచాలకులు ఆచార్య దేవిక పి.మడాలి తన కీలక ఉపన్యాసంలో తెలిాపరు. వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ ద్వార ఆక్సిస్ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్లు ఆచార్య టి.మనోహర్, ఆచార్య జి.హనుమంతు, ఆచార్య పి.అమరావేణి, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య ఎం.శ్రీనివాస్ లు మాట్లాడారు. కన్వీనర్ డాక్టర్ ఎస్.సుజాత స్వాగతం పలుకగా, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్ వందన సమర్పణ గావించారు. సెమినార్ కన్వీనర్ డా.బి.రాధికా రాణి, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య జి.షమిత, పి.నిర్మల, ఇస్సాక్ ప్రభాకర్, వెంకట్ నర్సయ్య, నర్సయ్య, సుమలత, అశోక్, పి.శ్రీనివాస్ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.








గడ్డం కేశవమూర్తి

# నిబద్ధతకు స్ఫూర్తి డాక్టర్ 'రాపర్తి సురేష్'

- వైద్యరంగంలో సురేష్ ఆదర్శం
- నిరుపేదలు, అవసరార్థులకు తన సొంత ఆసుపత్రిలో చేయూత..
- అజర హాస్పిటల్ లోనూ వైద్యసేవలు

క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ప్రతి విషయంలో నిబద్ధతతో వ్యవహరిస్తారు. అర్థవంతంగా మాట్లాడుతూ సత్య నిష్టతో పేదలకు వైద్య సేవలు అందిస్తారు. వృత్తిపరంగా సంపాదనే ప్రధాన మనకుండా విలువలకు ప్రతిరూపంగా నిలిచిన ఆయనే.. ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ **డాక్టర్ రాపర్తి సురేష్.** వైద్య రంగంలో కష్టపడి పని చేయడాన్ని ఆయన మార్గంగా ఎంచుకున్నారు. వ్యక్తికైనా, ఆసుపత్రి నిర్వహణ కైనా క్రమశిక్షణ చాలా ముఖ్యమంటారాయన. అవసరార్థులకు వైద్య సేవలు సకాలంలో అందితేనే వారు ప్రయోజనం పొందుతారు. అది ఎంత బాగా చేస్తే తనకు అంత ఆనందం, సంతృప్తి అంటారు. ఆ మేరకు ప్రయత్నం చేస్తున్నారు. పుష్కర కాలం ప్రభుత్వ సర్వీసులోనే వైద్యుడిగా సేవలందించి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. హనుమకొండ న్యూ బస్టాండ్ రోడ్ లో హోటల్ శ్రేయ ప్రక్కన 2015 జనవరి మాసంలో శ్రీ శ్రీ పల్మోకేర్ అండ్ అలర్జీ క్లినిక్ ను స్థాపించారు. అప్పటినుంచి ఇప్పటివరకు నిరంతరాయంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, పేదల డాక్టర్ గా రాపర్తి సురేష్ పేరు గడించారు.



### విద్యాభ్యాసం..

1982 సెప్టెంబర్ 14న హన్మకొండలో రాపర్తి సురేష్ జన్మించారు. కాకతీయ, జె ఎస్ ఎం పాఠశాలల్లో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. ఖమ్మంలోని బేబీ మూన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, గుంటూరులోని వికాస్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 2006 లో నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి లోని కామినేని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, 2013లో ఇన్ సర్వీస్ కోటాలో వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎండి (చెస్ట్ ఫిజీషియన్) కోర్సులను సురేష్ పూర్తి చేశారు. ఎప్పుడు అందరితో సరదాగా ఉండే ఆయనకు షటిల్, క్రికెట్ ఆటల్లో ప్రావీణ్యం ఉన్నది. విద్యార్థి దశలో అనేక బహుమతులు పొందారు.

### తల్లిదండ్రులు..



రాపర్తి సుమలత, బుచ్చయ్య దంపతులు సురేష్ తల్లిదండ్రులు. ఆయనకు అక్కలు స్వర్ణలత, సరిత, తమ్ముడు సుకుమార్ ఉన్నారు. వీరి తండ్రి పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి ఖమ్మం జిల్లాలో డీఎస్పీగా ఉద్యోగ విరమణ చేశారు. వీరి పూర్వీకులది పరకాల మండలం కామారెడ్డి పల్లె. ఉన్నత చదువులు, ఉద్యోగరీత్యా వీరి కుటుంబం హన్మకొండలోని రామ్ నగర్ లో స్థిరపడింది. ముఖ్యంగా తల్లిదండ్రులు సుమలత, బుచ్చయ్య ప్రోత్సాహంతోనే సురేష్ ఉన్నత చదువులు చదివి వైద్య వృత్తిలో స్థిరపడ్డారు.

### పెళ్లి.. పిల్లలు


హనుమకొండ పోచమ్మ కుంట ప్రాంతానికి చెందిన గవిని సరళ దేవి, అంజయ్య దంపతుల కూతురు డాక్టర్ సుమలతను సురేష్ 2011 మార్చి 13న వివాహమాడారు. చింతగట్టులోని బీజీఆర్ గార్డెన్ లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. వీరికి కుమారుడు జయరాం, కూతురు శివాని జన్మించారు. కొడుకు యూకేజీ చదువుతుండగా కూతురు సంవత్సరం వయసు ఉన్నది. ఎండి (ఫార్మా కాలజీ) పూర్తి చేసిన డాక్టర్ సుమలత ఆరేపల్లి సమీపంలోని ప్రతిమ రిలీఫ్ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. బోధనలో మంచి ప్రావీణ్యం సంపాదించిన ఆమె వైద్య విద్యార్థులు, సహచర అధ్యాపకులు, మేనేజ్మెంట్ వారి మన్ననలను పొందారు.

### ఉద్యోగ ప్రస్థానం..

డాక్టర్ రాపర్తి సురేష్ వైద్య విద్య పూర్తి కాగానే ఖమ్మం జిల్లా ఉల్వనూరు ట్రైబల్ పీహెచ్ సీలో రెండు సంవత్సరాలు మెడికల్ ఆఫీసర్ గా సేవలందించారు. ఆ తర్వాత ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏడాది పాటు విధులు నిర్వర్తించారు. అలాగే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనూ పనిచేశారు. ఆ తర్వాత భీమారంలోని టీబీ హాస్పిటల్ లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విశిష్ట సేవలు అందించారు. 2018 జనవరి నుంచి 2022 ఆగస్టు 6 వరకు కాకతీయ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం హనుమకొండలో ప్రైవేట్ క్లినిక్ సొంతంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ములుగు రోడ్డు లోని ఆజార ఆసుపత్రిలో ఆయనకు భాగస్వామ్యం ఉన్నది. దీనితోపాటు 2023 జనవరి 1 నుంచి ప్రతిమ రిలీఫ్ మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ సురేష్ ఇండియన్ చెస్ట్ సొసైటీలో శాశ్వత సభ్యుడిగా ఉన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఫర్ బ్రాంకాలోజి, చెస్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ లో ఆయన సభ్యుడిగా కొనసాగుతున్నారు.

### విశిష్ట వైద్యసేవలు...

ప్రపంచాన్ని గడగడలాడించిన కొవిడ్ మహమ్మారి సమయంలో డాక్టర్ రాపర్తి సురేష్ ఎంతో శ్రమకోర్చి వైద్య సేవలు అందించారు. కొవిడ్ భూతాన్ని లెక్కచేయకుండా



సుమారు 5 వేల మంది పేషంట్లకు ట్రీట్మెంట్ చేశారు. ఈ సందర్భంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, సంఘ సేవకులు ఆయన హస్తవాసిని మెచ్చుకున్నారు. కొవిడ్ సమయంలో ఆయన అందించిన విశిష్ట సేవల వల్ల చాలామంది మృత్యుంజయులయ్యారు. ప్రస్తుతం శ్వాస కోశ వ్యాధులు ప్రబలుతున్నందున 50 సంవత్సరాలు పైబడిన వారంతా ఫ్లూ వ్యాక్సిన్, న్యూమోకోకల్ టీకాలు తీ సుకోవాలంటారు డాక్టర్ సురేష్. జ్వరం, దగ్గు, దమ్ము, చాతి నొప్పి, నిమ్ము, గురక, అస్తమా, అలర్జీ, టీబీ, సీవోపిడి, ఛాతీలో నీరు చేరడం, ఐ ఎల్డి, తెమడలో రక్తం పడుట, లంగ్ క్యాన్సర్, సైన్ ఫ్లూ జబ్బులు నయం చేయడంలో దిట్టగా ఆయన పేరు ప్రఖ్యాతలు గడించారు. హనుమకొండ లోని సొంత క్లినిక్ లో ల్యాబ్, పీఎఫ్ టీ, ఫార్మసీ, బ్రాంకోస్కోపీ, స్కిన్ ప్రిక్ అలర్జీ టెస్ట్, గురక పరీక్ష, తొరకో స్కోపి పరీక్షలు అందుబాటులోకి తెచ్చారు. అలాగే అజార హాస్పిటల్ లో కన్సల్టెంట్ గా సేవలందిస్తున్నారు.







# తాగు, సాగు నీటి కష్టాలు రావద్దు

- **కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **అధికారులతో కలిసి ఎస్సారెస్పీ కాలువల పరిశీలన**

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** తాగు, సాగునీటి సమస్య లేకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ద్వారా వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లోని రావూరు, ధూప తండా, కల్లెడ, పర్వతగిరి తదితర గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఇంజనీర్ శంకర్ చౌహాన్, డీఈలు కిరణ్ కుమార్, ఎన్. రాజు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

**కర్షక సేవ సహకార సంఘంలో తనిఖీ..**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామం, పర్వతగిరి మండలంలోని చౌటుపల్లిలలో గల కర్షక సేవ సహకార సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సహకార సంఘంలోని ఎరువులు, మందులు, స్టాక్ రిజిస్టర్లు, కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎంఆర్పీకే ఎరువులు విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇష్టపడి చదవి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు, నోట్ బుక్స్ లను కలెక్టర్ అందించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి, అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంక్ అధికారుతో సమీక్ష..**

జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములకి క్రాఫ్ట్ లోన్ పై బ్యాంక్ అధికారులతో కలెక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ తో పాటు డీటీడబ్ల్యూఓ సౌజన్య, లీడ్ బ్యాంకు అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలి

- **విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి**

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం కేయూ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకుల ఆధ్వర్యంలో విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ లోని విద్యా కమిషన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో చైర్మన్, సభ్యులను కలిసి వినతి పత్రం అందించి కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సుమారు 30 సంవత్సరాల నుంచి పని చేస్తూ రెగ్యులరైజ్ కాక ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.



ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాగుల శివప్రసాద్, రాయికంటి సురేష్ కుమార్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, కొడవటిగంటి దయాకర్, సంగాల రాజమౌళి, డాక్టర్ ఆకునూరి సూదయ్య పాల్గొన్నారు.

# మర్కజిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** మాతృభాషను బతికించుకోవడం కోసం దినోత్సవాలు జరుపుకునే దుస్థితి రాకూడదు అని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి రామారావు అన్నారు .శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో తెలుగు శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అమ్మ నేర్పించిన భాషను మనం మాట్లాడుతూ కాపాడుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాతృభాషలను రక్షించుకోవడం కోసమే యునెస్కో వారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు భాషోపాధ్యాయులు వలస పైడి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మొదలైన భాషా ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాతృభాషల పట్ల చైతన్యం కలిగించడం కోసమే ఈ ఉత్సవాన్ని మనం జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష చాలా ప్రాచీనమైందని చెప్తూ ప్రపంచంలోని ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు భాషను మరువకూడదన్నారు .మన సాహిత్యం అద్భుతమైందని అనేక ప్రక్రియలు కలిగిన తెలుగు సాహిత్యాన్ని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు బాలు , సమ్మిరెడ్డి, స్వామి ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులునాటికలు, పాటలు, నృత్యాలు, పొడుపు కథలతో మాతృభాషా దినోత్సవాన్ని సుసంపన్నం చేశారు.



# మావోయిస్టు లొంగుబాటు

- **అమెపై రూ.4లక్షల ప్రభుత్వ రివార్డు`**
- **వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝూ**

**వరంగల్ వాయిస్, క్రైం :** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారాయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఎదుట లొంగిపోయింది. ఇందుకు సంబంధించి వివరాలను శుక్రవారం సీపీ వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలిలో పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు ఏర్పడి 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరారు. రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసిన కేషాను ఇదే సంవత్సరం పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారాయణ రెడ్డికి ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను వివాహమాడి ఉత్తర బస్తర్ డివిజన్ లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

**పాల్పడిన నేరాలు..**

మావోయిస్టు పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో పార్టీ సభ్యులతో కలిసి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో మరో పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వంజెం కేషా నిందితురాలు.

**లొంగుబాటుకు కారణాలు..**

తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులు కావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగిపోయేందుకు పూర్తి సహకారం అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన హామీతో లొంగిపోయినట్లు సీపీ ప్రకటించారు. దీనితోపాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడం కూడా కేషా లొంగిపోవడం కారణమన్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై రూ.4 లక్షల ప్రభుత్వ రివార్డు ఉన్నట్లు సీపీ వెల్లడించారు.



# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

- **ముఖ్యమంత్రి సహాయ నిధి**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ధోనికల నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.1లక్ష చెక్కును శుక్రవారం హనుమకొండ కనకదుర్గ కాలనిలోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com